నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
మంగళవారం | జూన్ 04, 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జైనథ్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ తెలిపారు. మండలంలోని బాలాపూర్ గ్రామంలో సోమవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీనికి డిఎంహెచ్ఓ హాజరయ్యారు. గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు భయపడకూడదని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే పిహెచ్‌సికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యురాలు నైనత, మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రవేశానికి బధిరుల నుండి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్

కరీంనగర్ జిల్లాలోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశానికి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన బధిర విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి సబిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు మీడియంలో, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రవేశానికి బాలబాలికలు 6 నుండి 14 సంవత్సరాలు కల్గి ఉన్నవారు అర్హులని తెలిపారు. వికలాంగ ధ్రువీకరణ పత్రంతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, టిసి, ఆధార్ కార్డుతో కరీంనగర్‌లోని(మల్కాపూర్ రోడ్డు, శాతావాహన యూనివర్సిటీ ఎదురుగా, విజయపురి కాలనీ) బధిరుల ఆశ్రమ పాఠశాలలో సంప్రదించాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వివరాలకు 9000013639, 9000221301, 9666868755 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పార్లమెంట్‌కు వెళ్లేదెవరో..?

- నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- ఆదిలాబాద్ లోక్‌సభ బరిలో 12మంది అభ్యర్థులు
- ప్రజాతీర్పుపై ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ
- ఉమ్మడి జిల్లాలో రెండు లోక్‌సభ స్థానాలు
- లెక్కింపునకు సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం

ఓట్ల సమరం ముగిసిపోవడంతో.. అందరి దృష్టి ఫలితంపైనే కేంద్రీకృతమైంది. అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. మరికొన్ని గంటల్లో విజేత ఎవరు..? పరాజితులెవరో తేలిపోనుంది. మంగళవారం ఉదయం లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఉదయం 8గంటలకు మొదలు కానున్న లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం లోపు ఫలితం వెలువడే అవకాశం కనిపిస్తోంది. ఆదిలాబాద్ లోక్‌సభ బరిలో 12మంది అభ్యర్థులు పోటీపడగా.. మే 13న పోలింగ్ ప్రక్రియ పూర్తి కాగా 74.03శాతం పోలింగ్ నమోదైంది. ఫలితాల కోసం అభ్యర్థులు సుమారు 25రోజుల వరకు నిరీక్షించారు. చివరకు లెక్కింపు సమయం రావడంతో అభ్యర్థులు తీవ్ర ఉత్కంఠకు గురవుతున్నారు. ప్రజల తీర్పు ఎవరి వైపు ఉంటుంది.. ఎవరిని పార్లమెంటుకు పంపిస్తారోననే ఆతృత అటు అభ్యర్థులు.. ఇటు రాజకీయ పార్టీలతో ప్రజల్లోనూ నెలకొంది.



కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లు నేడు బహిర్గతం కానున్నాయి. ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయి..విజయం ఎవరిని వరిస్తుందో మరికొన్ని గంటల్లోనే తేలిపోనుంది. విజయమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో గెలుపు బావుటా ఎగురవేసేది ఎవరో వెల్లడికానుంది. ఉదయం 8గంటలకు ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగనుంది. కానీ మధ్యాహ్నం వరకే తుది ఫలితం వెలువడే అవకాశం కనిపిస్తోంది. మరోపక్క పోలింగ్ రోజునే వివిధ సర్వే సంస్థలు అభ్యర్థులు, పార్టీల విజయావకాశాలను అంచనా వేసినా ..అభ్యర్థులు, పార్టీలు సైతం సొంత సర్వేలు చేయించుకున్నాయి. ఈ లెక్కన ఎవరికి వారు గెలుస్తామనే ధీమాతో ఉండటం మరింత ఉత్కంఠకు దారితీస్తోంది. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లను సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకున్న అభ్యర్థులు..వాటి ప్రకారం విజయావకాశాలపై నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉమ్మడి జిల్లాకు చెందిన మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపారోననే ఉత్కంఠ నెలకొంది.

ప్రజాతీర్పు ఎవరి వైపు..?

ఆదిలాబాద్, పెద్దపల్లి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎవరికి అనుకూలమనే ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ నుంచి ఆత్రం సుగుణ, బీఆర్ఎస్ నుంచి ఆత్రం సక్కు, బీజేపీ నుంచి గోడం నగేష్ బరిలో నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలో రావడంతో లోక్‌సభ స్థానాన్ని సైతం కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే సామాజికవర్గాలు, పార్టీల వారీగా లెక్కలు వేసుకున్న ఆ పార్టీ నాయకులు కచ్చితంగా జనం తీర్పు తమవైపే ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం విజయంపై నమ్మకంతో ఉంది. పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లను అంచనా వేసిన పార్టీ నాయకులు జనం గులాబీ పార్టీకి అనుకూలంగా వేశారని నమ్మకం పెట్టుకున్నారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు ..ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పార్టీ క్యాడర్ పటిష్ఠంగా ఉండటం కారణంగా గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మరోపక్క బీజేపీకి సిట్టింగ్ స్థానం కావడంతో రెండోసారి కాషాయ జెండా ఎగురవేస్తామనే ధీమా ఆ పార్టీ నేతల్లో కనిపిస్తోంది. మోడీ చరిష్మా, హిందుత్వ ఓటు బ్యాంకు తమకు అనుకూలంగా పడ్డాయని, సులువుగా విజయం సాధిస్తున్నామనే నమ్మకంతో ఉన్నారు. ఇక మిగతా పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు సైతం గణనీయమైన ఓట్లను సాధిస్తామనే ధీమాతో ఉన్నారు. ఇలా ప్రధాన పార్టీల్లో ఎవరికి వారు విజయంపై నమ్మకంగా ఉండటం ఆసక్తికరంగా మారింది.

ఇక పెద్దపల్లి లోక్‌సభ స్థానంలోనూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇందులో మూడు అసెంబ్లీ స్థానాలు ఉమ్మడి జిల్లాకు చెందినవే ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీ, బీఆర్ఎస్ నుంచి కొప్పుల ఈశ్వర్, బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ బరిలో నిలిచారు. ఈ పార్లమెంటు పరిధిలోనూ ఎవరు విజయం సాధిస్తారనే దానిపైనా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలు అభ్యర్థుల గెలుపోటముల్లో కీలకంగా మారడంతో స్థానిక ప్రజలు ఎటువైపు మొగ్గుచూపారోననే ఆసక్తి నెలకొంది.

హామీల అమలుకు పోరాడుతాం



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏఐటియుసి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి పోరాడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్‌బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్కే-7 గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. కార్మికులు ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న హెచ్‌బిఎల్‌ఆర్ఎస్ లోన్ వడ్డీని 8.3శాతం చెల్లించే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు. గతంలో కార్మికులు ఇల్లు నిర్మించుకొని సంవత్సరం లోపు లోన్‌కు దరఖాస్తు చేసుకుంటే లోన్ ఇచ్చేవారని, సంవత్సరం దాటితే లోన్ ఇచ్చేవారు కాదని తెలిపారు. ఇప్పుడు ఒక్క సంవత్సరం నిబంధనను సడలింపు చేయడం జరిగిందన్నారు. సిఎంపిఫ్ లోన్ పెట్టుకున్న కార్మికులకు ఎటువంటి పైరవీలకు తావు లేకుండా 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సిఎంపిఫ్ లోన్ల సమస్య పరిష్కరించామన్నారు. భవిష్యత్తులో కార్మికులు తమ హక్కుల సాధనకు సంఘంతో కలిసి పోరాడడానికి కలిసి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఏరియా కార్యదర్శి మారుపల్లి సారయ్య, ఫిట్ కార్యదర్శులు రవీందర్, మురళీచౌదరి, ఆకుల లక్ష్మణ్, గొల్లపల్లి రాంచందర్, ప్రతాప్, రాజేందర్, సామిని సదానందం, చంద్రశేఖర్, రవితేజ పాల్గొన్నారు.

రెండు నెలలు ఉచిత అంబలి పంపిణీ అభినందనీయం



నవతెలంగాణ - కాసిపేట

కార్మికులకు, గ్రామస్తులకు రెండు నెలల పాటు ఉచితంగా అంబలి పంపిణీ చేయడం అభినందనీయమని, ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో కూడా రఘుపతిరావు అభిమానులుగా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల కృష్ణ అన్నారు. మండలంలోని దేవాపూర్ ఓరియంటు సిమెంట్ కంపెనీ ఆవరణలో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు రఘుపతిరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. తీవ్రమైన ఎండలో బయటకు వస్తున్న కార్మికులు, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో అంబలి పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసమే ఆనాడు రఘుపతిరావు తాపత్రయపడ్డారని తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తార్, ఎంపీటీసీలు పార్వతి మల్లేష్, భీంరావు, పద్మ శంకర్, అన్నం కుమార్, రశీద్, షాకీర్, కదిర్, కలీం, మాజీ సర్పంచ్ మడావి వెంకటేష్, కనకరాజు, అనంతరావు, సత్యం, కొమ్ముల బాపు, వంశీ, సాయి పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు 1100 మంది పోలీసులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు మూడు కౌంటింగ్ కేంద్రాల వద్ద 1100 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ గౌష్ ఆలం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐ లవ్ ఆదిలాబాద్ నుండి మావల పోలీస్‌స్టేషన్ వరకు ప్రజలకు అనుమతి లేదని, ఎంపీ ఎన్నికల్లో పోటీదారులు, సంబంధిత ఏజెంట్లు, పాసులు ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలకు అనుమతి లేదని ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో, బయట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే అనుమతిస్తారని పేర్కొన్నారు. మంగళవారం మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని తెలిపారు. కెఆర్‌కె కాలనీవాసులు మావల పోలీస్‌స్టేషన్ మీదుగా ఉన్న దారిని వాడుకోవాలని సూచించారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మేత్రి నరేష్(38) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి సోమవారం మృతి చెందాడు. ఎస్సై సాయి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం..నరేష్ కొత్త ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా భూమిలో ఉన్న విద్యుత్ వైర్‌ను గమనించగా గడ్డపారతో తవ్వుతుండగా షాక్‌కు గురయ్యాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను ఈ నెల 12లోపు పూర్తి చేసేలా చూడాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం కానున్న సందర్భంగా పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

నేడే ఓట్ల లెక్కింపు..!

- ఉదయం 8గంటలకు ప్రారంభం
- మూడు కేంద్రాల్లో కౌంటింగ్..114టేబుళ్లు..157రౌండ్లు
- ఏడు నియోజకవర్గాలు..12,21,563 ఓట్లు
- మధ్యాహ్నం వరకు ఫలితం తేలే అవకాశం
- లెక్కింపు కోసం సర్వం సిద్ధం చేసిన అధికారులు

మరికొన్ని క్షణాల్లో ఉత్కంఠకు తెరపడనుంది. ఈవీఎం బాక్సులు తెరుచుకోనున్నాయి. ఈవీఎం యంత్రాల్లో నిక్షిప్తమైన ఓట్లు బహిర్గతం కానున్నాయి. మంగళవారం ఆదిలాబాద్ లోక్‌సభ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 8గంటలకు ప్రారంభం కానున్న ఈ క్రతువు కోసం ప్రత్యేకంగా టేబుళ్లు ఏర్పాటు చేయడంతో పాటు కౌంటింగ్ అధికారులు, సిబ్బందిని నియమించారు. మే 13న పోలింగ్ జరగగా.. మిగితా చోట్ల ఎన్నికల ప్రక్రియ ఉండటంతో ఫలితాల వెల్లడి ఆలస్యమైంది. తాజాగా లెక్కింపు సమయం రావడంతో అటు అభ్యర్థులు..ఇటు రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ రేపుతోంది. లోక్‌సభ పరిధిలో 12,21,563ఓట్లు పోలవగా.. వీటికి లెక్కించేందుకు ఆసిఫాబాద్ నియోజకవార్గానికి 16 టేబుల్‌లు ఏర్పాటుచేయగా.. మిగితా ఆరు నియోజకవర్గాలకు 14 చొప్పున ఏర్పాటుచేశారు. ఈలెక్కన 114 టేబుల్‌లు ఏర్పాటుచేయగా.. 157 రౌండ్లలో లెక్కింపు చేపట్టనున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో 23 రౌండ్లు ఉండటంతో వీటిని లెక్కింపు పూర్తయిన తర్వాతే ఫలితాన్ని వెల్లడించనున్నారు.





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. లెక్కింపు కోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మే 13న పోలింగ్ జరగగా.. ఏడు నియోజకవర్గాల పరిధిలో 2200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. మొత్తం 16,50,175 ఓట్లకుగాను 12,21,563ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 5,99,175మంది ఉండగా.. మహిళలు 6,22,420మంది ఉన్నారు. 74.03 పోలింగ్‌శాతం నమోదైంది. తాజాగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే చేపడుతున్నారు. ఇందుకు ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును సాంకేతిక శిక్షణ అభివృద్ధి కేంద్రం(టీటీడీసీ), నిర్మల్ జిల్లా పరిధిలోని ఖానాపూర్, నిర్మల్, ముధోల్ నియోజకవర్గాలకు సంబంధించిన లెక్కింపు సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో, కుమురంభీం జిల్లా పరిధిలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల లెక్కింపు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో చేపడుతున్నారు.

నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లు..రౌండ్ల వివరాలు

నియోజకవర్గం	పోలైన ఓట్లు	టేబుల్‌లు	రౌండ్లు
సిర్పూర్	1,63,944	14	23
ఆసిఫాబాద్	1,71,511	16	23
బోథ్	1,65,157	14	22
ఆదిలాబాద్	1,81,136	14	21
ఖానాపూర్	1,62,101	14	23
నిర్మల్	1,85,168	14	22
ముధోల్	1,92,546	14	23

మధ్యాహ్నం వరకు ఫలితం..!

ఉదయం 8గంటలకు లెక్కింపు ప్రారంభం కానుండగా 9గంటల కల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడించే అవకాశం ఉంది. ఏడు నియోజకవర్గాల ఓట్లను మూడు కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కించనున్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 16టేబుల్‌లు ఏర్పాటుచేయగా.. మిగితా ఆరింటిలో 14 చొప్పున ఏర్పాటుచేస్తున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 21 రౌండ్లు, నిర్మల్, బోథ్‌లో 22 రౌండ్లలో లెక్కింపు చేపట్టగా.. మిగితా సిర్పూర్, ఆసిఫాబాద్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాల్లో మాత్రం 23 రౌండ్ల వరకు లెక్కించనున్నారు. లెక్కింపు కోసం ప్రత్యేకంగా అధికారులు, సిబ్బందిని నియమించారు. ఒక రోజు ముందుగానే ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఆ మూడు కేంద్రాల్లోనూ భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటుచేయనున్నారు.

దేవాపూర్ ఓరియంట్ కంపెనీ కార్మికుడి మృతి

- న్యాయం చేయాలని ఆందోళన

నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ వర్క్‌షాప్ విభాగవంలో పని చేస్తున్న నాయకపుగూడ గ్రామానికి చెందిన పర్మినెంట్ ఉద్యోగి మేకల రాకేశ్(46) కోతుల దాడిలో మృతి చెందాడు. వారం క్రితం విధుల్లో భాగంగా నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో కింద పడడంతో బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం ఓరియంట్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో పాటు కార్మిక సంఘాల నాయకులు, స్థానిక నాయకులు ఆందోళన చేశారు. మృతదేహాన్ని ఓరియంట్ కంపెనీ ముందు ఉంచి ఆందోళన చేపట్టారు. పలు డిమాండ్లను ఓరియంట్ యాజమాన్యం ముందుంచారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కోసం చర్చలు జరిపారు.



చర్చల్లో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, నాయకులు కొమ్ముల బాపు, మడావి అనంతరావు, ఆత్రం జంగు, గొంది వెంకటరమణ, ఆడె జంగు, కనక రాజు, మెరుగు శంకర్, తత్ర భీంరావు, సోయం సూరు పాల్గొన్నారు.

అందుబాటులో రాశి 659 పత్తి విత్తనాలు



బోథ్ : రాశి 659 పత్తి విత్తనాలు మండలంలోని ప్రతి సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయని తహసీల్దార్ సుభాష్ చందర్ అన్నారు. సోమవారం మండలంలోని సొనాల గ్రామంలో గణేష్ ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిమాండ్ ఉన్న పత్తి విత్తనాల కొరత లేదని, సరసమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. ఆయన వెంట ఏఈఓ వాజిద్, ఆర్ఐ సునీత ఉన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-లోకేశ్వరం



మండలంలోని ధర్మారం, పంచగుడి, బామ్ని, పిప్రి గ్రామాలను ఎంపీడీఓ సోలమన్ రాజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పున:ప్రారంభ సమయం సమీపిస్తున్న తరుణంలో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఐటీడీఏ ఉద్యానవన నర్సరీలో నాణ్యమైన మామిడి మొక్కలు

నవతెలంగాణ-ఉట్నూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న నాలుగు ఉద్యాన నర్సరీ, శిక్షణ కేంద్రాలలో నాణ్యమైన మామిడి మొక్కలు అందుబాటులో ఉన్నాయనీ, కావాల్సిన రైతులు, ఎన్‌జీఓలు తమ అధికారులను సంప్రదించ వచ్చని సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా భీమారం, బెల్లంపల్లి, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఆసిఫాబాద్ జిల్లా జంబుగాం ఉద్యాన నర్సరీలో మామిడి మొక్కలు ఉన్నాయని, మార్కెట్ ధర కంటే తక్కువకే నాణ్యమైన మొక్కలు లభిస్తాయని తెలిపారు. మామిడితో పాటు పూల మొక్కలు, అలంకరణ మొక్కలు సైతం అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు ఉద్యానవన అధికారి జి.సందీప్ కుమార్‌ను సంప్రదించాలని సూచించారు. మొక్కలు కావాల్సిన వారు ఉద్యాన అధికారి జి.సందీప్ 9032313933 అడిగి తెలుసుకోవాలని కోరారు.

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాలలు

- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు
- పెచ్చులూడి పడుతున్న స్లాబ్
- ఊడిన కిటికీలు.. గుంతలుగా ఏర్పడిన ఫ్లోరింగ్
- నేలబారు చదువులు
- భయాందోళనలో విద్యార్థులు, పోషకులు

నవతెలంగాణ-నేరడిగొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట లాంటి వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడీయం ప్రవేశపెట్టి, మౌలిక వసతులు కల్పిస్తోంది. కాని అధికారుల అలసత్వం కారణంగా మండలంలోని పీచర గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉంది. స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయని, ఊచలు తేలి ప్రమాదకరంగా మారి ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళన మధ్య చదువులు కొనసాగిస్తున్నారు. గతంలో ఐదవ తరగతి వరకు తరగతులు నిర్వహించినప్పటికీ పూర్తి స్థాయిలో తరగతి గదులు లేకపోవడంతో ప్రస్తుతం ఆ పాఠశాలలో మూడో తరగతి వరకు తరగతులు కొనసాగుతున్నాయి. ఆ మూడు తరగతులకు కూడా నేలపైనే కూర్చొని చదుతున్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాల గదులు అధ్వానంగా మారాయి. తిరిగి పున : ప్రారంబానికి ముందు చేపట్టాల్సిన మరమ్మతులు సైతం చేపట్టడం లేదు. ఈ పాఠశాలను పట్టించుకునే వారు లేక అమ్మ ఆదర్శ పాఠశాలలో సైతం ఎంపిక కాలేదు. నూతన బిల్డింగ్‌కు సైతం ఎలాంటి ప్రతిపాదనలు పంపించలేదని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా మూడో తరగతి వరకు చదివి పై చదువులకు వెళ్లాలంటే ఆర్థిక బారం పెరుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అదేవిధంగా పై చదువులు చదువక చాలా మంది మధ్యలోనే బడి మానేస్తున్నారని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతం ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి సందర్శించి, పాఠశాలను బాగు చేస్తామని హామీలు ఇచ్చి మర్చిపోయారని, హామీలన్నీ నీటి మూటలవుతున్నాయని పేర్కొంటున్నారు.



శిథిలావస్థలో ఉన్న పీచర పాఠశాల భవనాలు

పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు...

మండలంలోని పీచర గ్రామం మారుమూల గ్రామం కావడంతో అధికారుల పర్యవేక్షణ కరువైందని, తమ పాఠశాల శిథిలావస్థలో ఉందని, ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించామని, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల తనిఖీలు లేక పోవడం కారణంగా పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



పెచ్చులూడి పడుతున్న స్లాబ్..

పాఠశాల భవనం పాతది కావడంతో స్లాబ్ కొద్ది కొద్దిగా పెచ్చులూడి కింద పడిపోతుంది. ఊచలు సైతం బయటకు తెలాయి. తరగతి గదిలో విద్యార్థులు భయాందోళన మధ్య చదువుతున్నారు. పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎప్పుడు ఎమి జరుగుతుందోనని విద్యార్థులు, పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పెచ్చులూడిపడి, ఊచలు కన్పిస్తున్న పాఠశాల భవనం

అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలి



బైరి సోమేష్, తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి

విద్యార్థుల చదువులకు అటంకంగా మారిన పాఠశాల భవనాన్ని అధికారులు పరిశీలించి, చర్యలు తీసుకోవాలి. దీని గురించి, ఐటీడీఏ అధికారులకు పలుమార్లు విన్నవించాను. అధికారులు స్పందించి, నూతన భవనాన్ని నిర్మించి, ఐదో తరగతి వరకు తరగతులు కొనసాగేలా చూడాలి. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తాం.

రోడ్డు దిగిన బస్సు.. తప్పిన పెను ప్రమాదం..



నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలంలోని అర్లి, ఇందూర్‌పల్లి గ్రామ సమీపంలో సోమవారం ఆదిలాబాద్ నుంచి కరంజి వెళుతున్న ఆర్టీసీ బస్సు రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతలను, తప్పించబోగా అదుపు తప్పి రోడ్డు దిగి కిందకు వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ధనోరా నుంచి కరంజీ వరకు రోడ్డు దుస్థితి సరిగా లేక పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా ఇలాంటి ప్రమాదం జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ రోడ్డుకు బస్సు నడపడానికి ఆర్టీసీ డ్రైవర్లు కూడా ఆసక్తి చూపడం లేరు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి, రోడ్డు బాగుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రానికి చెందిన గుంజ చిన్నయ్య తండ్రి మల్లయ్య రెండు రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేలను ఆర్థిక సాయంగా అందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో చోటు ఖాన్ భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు చౌహాన్ గోవింద్, సికిందర్ రాథోడ్, మహేందర్ దుర్గే, అడే డిగాంబర్, అడే వసంత్, ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఖాసిం, కొర్రల మహేందర్, యశ్వంత్, రాజు, ఎల్లప్ప ఉన్నారు.

గురుకుల ఇంటర్‌లో మిగిలిన సీట్లకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-ఉట్నూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనీ గిరిజన గురుకుల బాలురు, బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 2024-25 విద్య సంవత్సరానికై ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, వొకేషనల్ కోర్సులలో మిగులు ఖాళీల భర్తీ కోసం జూన్ 6న గురువారం ఉదయం 9గంటలకు గిరిజన గురుకుల కళాశాల బాలురు లాల్ టేక్డీ ఉట్నూర్‌లో స్పాట్ కౌన్సెలింగ్ ఉంటుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మెమో, బోనాఫైడ్, టీసీ, ఆధార్ కార్డు, కాస్ట్ సర్టిఫికెట్, రెండు జతల జీరాక్స్, నాలుగు పాస్ ఫోటోలతో సమయానికి హాజరు కావాలని కోరారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

నవతెలంగాణ-ఉట్నూర్

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఎస్సై మనోహర్, ఏఓ రాథోడ్ గణేష్‌లు అన్నారు. సోమవారం మండలంలోని శ్యామ్‌పూర్ గ్రామంలో ఓం ఫర్టిలైజర్‌తో పాటు పలు విత్తన దుకాణాల్లో ఎస్సై మనోహర్, వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులను పరిశీలించారు. అనుమతి లేని విత్తనాలను నిల్వచేసి అమ్మ వద్దని డీలర్లకు సూచించారు. రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు ఖచ్చితంగా రశీదులు ఇవ్వాలని తెలిపారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల వివరాలను స్టాక్ బోర్డులో కనిపించేలా ప్రదర్శించాలని కోరారు. విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ప్రత్యేకంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ, ఏఈఓ, పోలీసులు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

- సీడ్స్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులకు ఇబ్బందులు లేకుండా విత్తనాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం పట్టణంలోని పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. వచ్చిన స్టాక్, విక్రయించిన విత్తనాల వివరాలను తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డీలర్లు అక్రమమార్గం ద్వారా తరలిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖలను సమేకం చేస్తూ టాస్క్‌ఫోర్సు జిల్లాలో పని చేస్తుందన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

షాపులను తనిఖీలు చేస్తూ బ్లాక్ మార్కెట్‌కు పోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు అధైర్యపడొద్దని యంత్రాంగం తోడుగా ఉంటుందని, ఎలాంటి సమస్యలున్న మండల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

అడవిపై అధికారుల ప్రత్యేక నిఘా

- తగ్గిన కలప అక్రమ రవాణా
- పెరిగిన వన్య ప్రాణుల సంఖ్య
- దాహార్తి తీర్చేందుకు సోలార్ బోర్ల ఏర్పాటు
- వేటగాళ్లపై కేసులు నమోదు

నవతెలంగాణ-ఇచ్చోడ

అటవీపై అధికారులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. అడవుల్లో సంచరించేవారిపై, కలప స్మగ్లర్లపై, వేటగాళ్లపై ప్రత్యేకంగా కన్నేశారు. మూడో నిఘానేత్రాన్ని ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అక్రమార్కులపై చర్యలకు పూనుకుంటున్నారు. అదేవిధంగా వేటగాళ్లనుంచి వన్య ప్రాణులను రక్షించేందుకు, సంపులను ఏర్పాటు చేసి, సోలార్ బోర్ల ద్వారా సంపుల్లో నీటిని నింపి వాటి దాహాన్ని తీర్చుతున్నారు. వాటి కదలికలను గమనించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో వన్య ప్రాణుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అదేవిధంగా సీసీ కెమెరాల ఏర్పాటుతో కలప అక్రమ రవాణా నిలిచిపోయి, అటవీ శాతం పెరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

అడవికి మూడో కన్ను భద్రత కల్పిస్తున్నది. వేసవిలో అడవుల్లోని వన్య ప్రాణులకు తాగునీటి కొరత ఏర్పడగా, నీటి కోసం వచ్చే జంతువుల కోసం వేటగాళ్లు తాగునీటి వనరుల వద్ద ఉచ్చులు ఏర్పాటు చేసి వేటాడుతుంటారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అటవీ అధికారులు అటవీ ప్రాంతంలో అనుమానం ఉన్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో వేటగాళ్ల కదలికలు, కలప అక్రమ రవాణా నిలిచిపోతున్నాయి. వన్య ప్రాణులను వేటాడుతున్నట్లు సమాచారం తెలియగానే, ఫారెస్ట్ ఆఫీసర్లు వేటగాళ్లను గుర్తిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. వాకిటాకిల సమాచారం, నిఘా నేత్రాల ఏర్పాటుతో వన్య ప్రాణుల వేట, అక్రమ కలప రవాణా తగ్గింది. అడవుల్లో జంతువులు స్వేచ్ఛగా సంచరించడంతో పాటు, వాటి సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

సోలార్ పంపు సెట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు..

వేసవి కాలంలో వన్యప్రాణుల దాహార్తి తీర్చడానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో సోలార్ పంపు సెట్ల ద్వారా నీటిని సంపుల్లో నింపుతున్నారు. దీంతో వన్యప్రాణులు దాహార్తి తీర్చుకుంటున్నాయి. ఆయా ప్రదేశంలో వాటి రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గతంలో తాగునీటి కోసం వన్యప్రాణులు ఎక్కువ దూరం వెళ్లాల్సి వచ్చేది. సోలార్ పంప్ సెట్ విధానం మూలంగా ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది.

ఇచ్చోడ, కేటీఆర్ రేంజ్ పరిధిలో ఐదు సెక్షన్ ప్రాంతాలు..

కుంటాల, సిరిచెల్మ, సిరికొండ, వాయుపేట్, శ్యాంపూర్ సెక్షన్ ప్రాంతాల్లో 25 వరకు సాసర్ ఫిట్స్, రెండు బోర్లు, నాలుగు సీసీ కెమెరాలు ఉన్నాయి. సాసర్ ఫిట్స్‌లోకి నీరు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా, సొలర్ పంప్‌తో, కొన్ని చోట్ల బోర్లు ఉపయోగించి, వన్య ప్రాణులకు తాగునీటి కొరత లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

స్వేచ్ఛగా సంచరిస్తున్న అటవీ జంతువులు..

ఇచ్చోడ మండలంలోని కేటీఆర్ రేంజ్ పరిధిలోని వన్య ప్రాణులు స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. గతంలో వేసవిలో ఎక్కువ శాతం వేటగాళ్ల ఉచ్చులకు జంతువులు బలయ్యేవి. ప్రస్తుతం సీసీ కెమెరాల నిఘా, కృత్రిమ జలవనరుల ద్వారా తాగునీటి వసతి కల్పించడంతో, జంతువుల వేట తగ్గింది. కేటీఆర్ రేంజ్ పరిధిలో వన్య ప్రాణుల వేటకు సంబంధించి, ప్రస్తుతం ఏడాది కేవలం ఒకే ఒక కేసు నమోదైంది. అటవీలో జింకలు, అటవీ దున్నలు, అడవి పందులు, వివిధ రకాల పక్షులు, నెమళ్ల, రాబందులు ఎక్కువ సంచరిస్తున్నాయి.



సంపులో ట్యాంకర్ ద్వారా నీటిని నింపుతున్న అటవీశాఖాధికారులు

అటవీ సంపదను పరిరక్షించుకోవాలి

కేటీఆర్ రేంజ్ ఎఫ్ఆర్ఓ గణేష్



అటవీ సంపద, వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. గతంలో కంటే ఎక్కువగా నిఘా పెంచటంతో కేటీఆర్ రేంజ్ పరిధిలో వేట శాతం తగ్గింది. అటవీ ప్రాంతంలో వలలు, ఉచ్చులను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని పోతెపెల్లి మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి కుమారుడు ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సోమవారం పోతపల్లి గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం మోట్లగూడ గ్రామంలో ఉప సర్పంచ్ చౌదరి మహేష్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని, చేడువాయి గ్రామానికి చెందిన అనంతుల సదాశివ్ మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులున్నారు.

పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. 2023 సెప్టెంబర్ నెలలో ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుకు గురైన కుడిమేత జలపతిరావు కుటుంబానికి కార్పస్ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటామని, వారికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని ఏఓ శ్రీనివాస్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఎం. విజయ శంకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ భార్య విజయ, కుమారుడు వినోద్ పాల్గొన్నారు.

కౌంటింగ్‌పై జిల్లా వ్యాప్తంగా చర్చ

- జిల్లా ఓటర్లు ఎటువైపు..?
- నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గత నెల 13న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి దేశవ్యాప్తంగా నేడు కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో చిన్న పెద్ద తేడా లేకుండా ఎన్నికల ఫలితాల సరళిపై చర్చ జరుగుతుంది. పార్టీలు ఎవరికి వారే గెలుస్తామనే ధీమాలో ఉన్నారు.

కౌంటింగ్‌పై జిల్లాలో చర్చ

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సోమవారం సామాన్య ప్రజల దగ్గర నుండి ప్రారంభిస్తే అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు కౌంటింగ్‌పైనే చర్చించారు. దేశవ్యాప్తంగా నేడు ప్రభుత్వ సెలవు దినం కావడంతో ప్రతి ఒక్కరు టీవీల దగ్గర ఉండడానికి ఎన్నికల ఫలితాలు చూడడానికి సిద్ధమవుతున్నారు.

జిల్లా ఓటర్ చూపు ఎటువైపు..?

ఆసిఫాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాలలో పడ్డ ఓట్లే ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు నిర్ణయించేవిగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఇదే ఆసక్తిగా మారింది గత ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 1,71,511 ఓట్లు పోల్ కాగా, సిర్పూర్ నియోజకవర్గంలో 1,63944 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికల సరళిని పోల్చినట్లయితే ఆసిఫాబాద్ జిల్లా ఓటర్లు ఎటువైపు ఉంటే పార్లమెంట్ నియోజకవర్గంలో ఆ అభ్యర్థి గెలుస్తాడనే నానుడి ఉంది. ఇప్పుడు అభ్యర్థులు జిల్లా ఓటరు ఎటువైపు ఉన్నారనే దానిపై లెక్కలు వేసుకుంటున్నట్లు తెలిసింది. జిల్లాకు చెందిన వారు కావడంతో ఆత్రం సక్కు తనకే ఎక్కువ ఓట్లు పడే అవకాశం ఉందని ఆయన వర్గీయులు చెప్పుకుంటూ ఉండగా, కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో తమకే ఓట్లు పడతాయని ఆ పార్టీ వర్గీయులు, మోడీ మానియాతో బీజేపీకి ఓట్ల శాతం ఎక్కువగా ఉంటుందని శ్రేణులు చెబుతున్నారు.

నేడు తేలనున్న ఉపాధ్యాయ అభ్యర్థుల భవితవ్యం

ఉపాధ్యాయ వృత్తిలో విజయం సాధించి రాజకీయాల్లోకి వచ్చిన బీజేపీ అభ్యర్థి నగేష్, బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు ఇప్పటికే ఒక విడత గెలుపు రుచి చూశారు. తాజాగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ కూడా అదే వృత్తిలో నుండి రావడంతో ప్రస్తుతం ముగ్గురు ఉపాధ్యాయులు పార్లమెంట్ బరిలో నిలిచారు. చివరికి ఎవరు గెలుస్తారనేది నేడు తేలనుంది. ఉపాధ్యాయుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్‌లో నిక్షిప్తం అయింది.

నేటి తరానికి ఛత్రపతి శివాజీ ఆదర్శప్రాయుడు

- ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం
- ఇటిక్యాలలో విగ్రహావిష్కరణ



నవ తెలంగాణ-ఆసిఫాబాద్

నేటి తరానికి ఛత్రపతి శివాజీ ఆదర్శప్రాయుడని ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని జడ్పీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ యుద్ధనీతి, రాజనీతి ఎంతో తెలిసినవాడని కొనియాడారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శివాజీ చేసిన పోరాటం కొనియాడదగినదన్నారు. ఆరె కులంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావడానికి అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ఆరే కులాన్ని ఓబీసీలో చేర్చాలని కోరారు. నేటి తరానికి ఛత్రపతి శివాజీ జీవితం ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కాజి, సంఘం జిల్లా నాయకులు కమలాకర్, నాగయ్య, మారుతి, సంతోష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిత్రు, ప్రధాన కార్యదర్శి విఠల్, ఉపాధ్యక్షుడు శివయ్య పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీకి అనుమతి లేదు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పార్లమెంట్ ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాత విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని ఎస్పీ సురేష్ కుమార్ ఒక ప్రటనలో పేర్కొన్నారు. కౌంటింగ్ రోజున పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం వంటి వాటికి ఎలాంటి పర్మిషన్ లేదని తెలియజేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 7న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారిలో మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు, ఎంపిక జాబితా పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు ఒరిజనల్ టీసీ, బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 ఫోటోల పాటు 2 సెట్లు జిరాక్స్ కాపిలతో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థుల అడ్మిషన్ రద్దు చేస్తామన్నారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

రోడ్డుకు అటవీ అడ్డు..!

- అనుమతులు లేక నిలిచిపోయిన పనులు
- గుంతలమయంగా మారిన రోడ్డు
- ప్రయాణానికి అవస్థలు



కల్వాడా నుండి కొంచవెల్లికి వెళ్లే రోడ్డు

నవతెలంగాణ - దహెగాం

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తున్నా కొన్ని చోట్ల అటవీ శాఖ అనుమతులు రాక అవస్థలు ఎదరవుతున్నాయి. దీంతో రోడ్లు గుంతలమయంగా మారి నూతన రోడ్డు నిర్మాణానికి అనుమతులు రాక రెన్యూవల్ బీటీ కూడా వేసేందుకు అవకాశం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏండ్లుగా రాకపోకలకు అవస్థలు పడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అనుమతులు రాక అవస్థలు...

మండలంలోని కల్వాడ నుండి పీకల గుండం గ్రామం వరకు ఆరు కిలోమీటర్ల మేర రెన్యూవల్ బీటీ వేసేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ రూ.4.51 కోట్లు మంజూరు చేసింది. బీటీ నిర్మాణ పనులు సైతం ప్రారంభమైనప్పటికీ కల్వాడ నుండి కొంచవల్లి వరకు 2.5 కిలోమీటర్లు అటవీ శాఖ అనుమతులు లేవంటూ పనులు నిలిపివేశారు. కొంచవెల్లి నుండి పీకలగుండం వరకు పనులు పూర్తయ్యాయి.

అటవీ లేకున్నా...

కల్వాడ నుండి కొంచవెల్లి వరకు అటవీ ప్రాంతం లేదు. అయినా అనుమతుల పేరిట పనులు అడ్డుకుంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అటవీ ప్రాంతం కాకపోవడం వల్ల రోడ్డుకు ఇరువైపుల ప్లాంటేషన్ ఏర్పాటుచేశారు. వన్యప్రాణులు సంచరించే ప్రాంతం కూడా కాదని ఎలా రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అడ్డుచెప్పడం ఏంటని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇదే కాకుండా పార్వతీపేట నుండి చిన్నగుడిపేట వరకు సైతం అటవీ శాఖ అనుమతులు లేక రోడ్డు పనులు గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయాయి. రాంపూర్ నుండి మొట్లగూడ, ఖర్జీ తదితర గ్రామాలకు సైతం అటవీ ప్రాంతం గుండా రోడ్డు మార్గం ఉండడంతో రోడ్ల నిర్మాణానికి అనుమతులు రాక పనులు ముందుకుసాగడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అటవీ అనుమతులు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

శిక్షణ తీసుకున్నారు..ప్రతిభ చూపించారు..

- పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ



సిందం సాయిచరణ్



సామల నాగప్రణీత



షేక్ ఖాజాబాబా

నవతెలంగాణ-కాగజ్‌నగర్

గత నెలలో నిర్వహించిన పాలిసెట్‌లో జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లోని డీఆర్‌సీలో ఏప్రిల్ ఏడో తేదీ నుండి మే 16వ తేదీ వరకు నిర్వహించిన ఉచితి పాలిసెట్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి తాము తీసుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. కాగజ్‌నగర్‌కు చెందిన సిందం సాయి చరణ్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 29, వ్యవసాయ విభాగంలో 9వ ర్యాంక్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ విద్యార్థి పదో తరగతి స్థానిక కేరళ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడు. విద్యార్థిని సామల నాగప్రణీత ఇంజనీరింగ్ విభాగంలో 714, వ్యవసాయ విభాగంలో 601 ర్యాంక్ సాధించింది. షేక్ ఖాజాబాబా ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 748 ర్యాంక్ సాధించాడు. వాసాల పవన్‌సాయి ఇంజనీరింగ్‌లో 1467, వ్యవసాయ విభాగంలో 800, సెండె అంజలి ఇంజనీరింగ్‌లో 1769, బంక వాసు ఇంజనీరింగ్‌లో 2140 ర్యాంక్ సాధించగా, వ్యవసాయ విభాగంలో 827వ ర్యాంక్ సాధించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి పూర్తి చేసుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పాలిసెట్‌లో శిక్షణ తీసుకున్న వారిలో 35 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 10 వేలలోపు ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులు 19 మంది ఉండగా, వ్యవసాయ విభాగంలో 17 మంది ఉన్నారు. వీరిని జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా అభినందించింది.

ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్‌దే

- ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్
- ఘనంగా ఆవిర్భావ వేడుకలు



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిలు పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవనంల నిర్వహించిన ఆవిర్భావ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా ఆవిష్కరించినంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం కేసీఆర్ ప్రాణాలు సైతం వదులుకోవడానికి సిద్ధపడ్డ చరిత్ర మరవకూడదన్నారు. 1969లో ప్రారంభమైన ఉద్యమం 2001 వరకు సాధారణంగా సాగిందని, టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ప్రజల్లో ప్రతి వ్యక్తిలో రాష్ట్ర సాధన ఆకాంక్ష నింపడంలో కేసీఆర్ విజయం సాధించారన్నారు. పదేండ్లలో దేశానికి దశదిశ చూపెట్టిన రాష్ట్రం తెలంగాణ కావడం, రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి గర్వకారణమన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ఉన్న కరెంటు కష్టాలను తొలగించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంతో పాటు, అభివృద్ధి చేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు తిరిగి ప్రారంభమయ్యాయని ఆరోపించారు. నూనతంగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తు పాలన సాగించాలని కోరారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, కెరమెరి జడ్పీటీసీ ధృపదాబాయి, ఎంపీపీ మొతీరాం, తిర్యాని ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, మాజీ సర్పంచులు బాబురావు, భీమేష్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్, లాల పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ ఎరువులు అందేలా చూడాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామక్రిష్ణ



ఎరువుల దుకాణంలో వివరాలు తెలుసుకుంటున్న ఏఓ రామక్రిష్ణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ప్రతి రైతుకు ఎరువులు అందేలా పీఏసీఎస్ సిబ్బంది ఎరువుల పంపిణీ చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామక్రిష్ణ సూచించారు. కాగజ్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సోమవారం ఏఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయలన్నారు. ప్రతి రోజు ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రైతులు సైతం అవసరం మేరకు మాత్రమే ఎరువులను పంట చేలలో ఉపయోగించుకోవాలన్నారు. అధిక మోతాదులో ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. రైతులు ఎకరానికి 2 బస్తాల యూరియా, 1 బస్తా డీఏపీ,1 బస్తా ఎంఓపీ మాత్రమే వేయాలని సూచించారు. అధిక మోతాదులో ఎరువులు వేసి ఖర్చు పెంచుకోవద్దన్నారు. విత్తనాలు, ఎరువులు ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు తెలపాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు, రసీదులు కచ్చితంగా తీసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం అన్ని షాపుల్లో బోల్ గార్డ్ 2 విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు బ్రాండ్ విత్తనాల కోసం తాపత్రయ పడటం కన్నా పంట సాగులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు సరిగా చేపడితే దిగుబడి వస్తుందని వివరించారు. రైతుల నాసిరకం, లూస్ విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. ఎలాంటి సమస్యలున్నా తనను సంప్రదించవచ్చని తెలిపారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని మోసం చేయాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోళ చేసిన రైతులు రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

సత్ఫలితాలిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడానికి ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం రూమ్ టు రీడ్ సంస్థ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. సంస్థ సభ్యులు రోజు తమ క్లస్టర్‌లోని గ్రామాలలో పిల్లలకు పఠనాకృత్యాలను నిర్వహిస్తున్నారు. రోజూ చదివించడం ద్వారా పిల్లల్లో మౌఖిక, భాషాభివృద్ధి జరిగి వారు స్వతంత్ర పాఠకులుగా ఎదుగుతారు. అభ్యసనలో లోపాలను సరిదిద్దుకోవచ్చు. అంతేకాకుండా లిటరేసిక్లౌడ్ వెబ్సైట్ ద్వారా వేల పుస్తకాలను పిల్లలకు అందుబాటులో ఉంచింది. రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్, జిల్లా విద్యాశాఖ వారి సహకారంతో రూపొందించిన 040-4520-9722 డయల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయడం ద్వారా ఆకర్షణీయమైన, అభిరుచి కలిగించే తెలుగు కథలు వినిపిస్తున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడి, వారు చదువులో రానిస్తారని రూమ్ టు రీడ్ ఇండియా ప్రతినిధులు తెలియజేశారు. కాగా జైనథ్ క్లస్టర్‌లో మహేందర్, బేల క్లస్టర్‌లో చంద్రశేఖర్, ఆదిలాబాద్, మావల, తలమడుగు క్లస్టర్‌లో వేణుగోపాల్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తూ పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు.

ఆర్మీ జవాన్ మృతి

నవతెలంగాణ-సిరికొండ



ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన సూర్యవంశీ రాజేశ్వర్ ఆర్మీ జవాన్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది. సూర్యవంశీ రాజేశ్వర్ తన భార్యను పుట్టింటికి రైళ్లో పంపించాడు. తన భార్య ఇంటికి వెళ్లే సమయంలోనే ఆర్మీ సిబ్బంది ఆమెకు ఫోన్ చేసి తన భర్త మృతి చెందిన విషయాన్ని తెలిపినట్టు సమాచారం. అందరితో కలుపుగోలుగా ఉండే జవాన్ మృతి పట్ల మండల వాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అంత్యక్రియలు మంగళవారం తన స్వగ్రామం సిరికొండలో నిర్వహించనున్నట్టు తెలిసింది.

లారీ టైర్ కిందపడి మహిళ మృతి

నవతెలంగాణ-జైనథ్



ప్రమాదవశాత్తు లారీ టైర్ కిందపడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని బోరజ్ 44వ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మహాలక్ష్మీవాడకు చెందిన ఉజ్జిరి నవీన(45) భర్త విఠల్, కుమారునితో కలిసి పెండల్‌వాడ నుంచి ఆదిలాబాద్‌కు ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. 44వ రహదారిపై ఆదిలాబాద్‌కు వస్తుండగా వెనుక నుంచి వేగంగా లారీ రావడంతో బైక్ అదుపుతప్పి పడ్డారు. ఈ ప్రమాదంలో నవీన లారీ టైర్ కిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్త, కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నవీన మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మావల మండలం వాఘాపూర్‌లో జెడ్పీఎస్ఎస్, ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. నిర్మాణ పనుల తీరును అధికారులను అడిగితెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు అందజేసే ఏకరూప దుస్తులు, పరిశీలించారు. పాఠశాలలు పున : ప్రారంబానికి ముందు పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ ఏఈ అరుణ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని వైకుంఠాపూర్ గ్రామానికి చెందిన ఒడ్నాం రాజవ్వ(70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలు రాజవ్వ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మందమర్రి



మూడవ జోన్ పోచమ్మ గుడి ప్రాంతంలో నివసిస్తున్న ఆటో డ్రైవర్ ఖలీం అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ముడారపు అనిల్ ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం మృతుని కుంటుంబానికి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే సొసైటీ ద్వారా ఏదో ఒక రూపంలో వారికి సాయం చేస్తామని ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నదిపట రాజు కూమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, ఎండీ జావిద్ పాషా, సుందర్ పాల్గొన్నారు.

మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శశికళ ఆదేశించారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మతు పనులను ఆమె పరిశీలించారు. జూన్ 12 లోపు అన్ని మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేశ్, అధికారులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి



నవతెలంగాణ-జన్నారం

తమ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుంగూరి గోపాల్ అన్నారు. సోమవారం ధర్మారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలను అందిస్తామన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించి మోసపోవద్దన్నారు. అర్హులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ధర్మారం అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ నరసయ్య నాగన్న ఆనందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాత రహదారిని పునరుద్ధరించాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కలమడుగు గ్రామం నాయకపు గుడా నుండి మొర్రిగూడ గోండుగూడ వరకు ఎడ్ల బండి దారి ఉండేదని దానిని కొంతమంది కబ్జా చేసి అక్రమంగా వాడుకుంటున్నారని ఆ గ్రామాల రైతులు సోమవారం తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ రైతులు మాట్లాడుతూ కలమడుగు నాయకపుగుడెం నుంచి మొర్రిగుడ గొండుగూడ వరకు ఎడ్లబండ్ల దారి వుండేదని ఆ దారి గుండా తమ పోలలకు ఎడ్లబండ్లతో మందులు, ఎరువులు పండిన పంటను తీసుకువెళ్లేవారమని తెలిపారు. కొంతమంది రైతులు కబ్జా చేసుకుని దారి లేకుండా చేశారని వివరించారు. గత రెండు సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకం ద్వార ఒక నాలుగు రోజులు పని చేయగా కబ్జా దారులు దాన్ని అడ్డుకున్నారని తెలిపారు. పహాని నక్ష ద్వార హద్దులు గుర్తించి దారిని ఉపాధిహామీ పథకం ద్వార పూర్తి చేయించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కలమడుగు మురుమడుగు గ్రామ రైతులు జాడి శంకరయ్య, తుడుం రాజన్న, తుడుం గంగన్న, ఇందన్పల్లి సోనియా, ముప్పిడి విజయరావు, బండ శాంతయ్య, జాడి అన్నపూర్ణ, తుడు మల్లయ్య, దుర్గం గంగన్న, వోడ్నాల మంగ, ముప్పిడి శాంతయ్య ఉన్నారు.

కాలకృత్యాలకు వెళ్లిన వ్యక్తి మృతి



నవతెలంగాణ-మందమర్రి

కాలకృత్యాలకు వెళ్లిన వ్యక్తి బాత్రూంలో మృతి చెందారు. విద్యానగర్‌కు చెందిన మదిరే శ్యాంసుందర్ (30) సోమవారం ఉదయం కాలకృత్యాల కోసం ఇంటి పైగల బాత్రూంలోకి వెళ్లి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు బాత్రూం డోర్లు పగలగొట్టి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే 108కు కాల్ చేయగా సిబ్బంది పరిశీలించి చనిపోయినట్లు నిర్ధారించారు. సంఘటనపై మృతుని తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ సమస్య లేకుండా చూస్తాం



నవతెలంగాణ-జన్నారం

పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చూస్తామని విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని మండలానికి చెందిన కొంతమంది వినియోగదారులు టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎండీకి ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఎస్ఈ శ్రావణ్ కుమార్ సోమవారం జన్నారం పట్టణంలోని సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. మండలంతో పాటు అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని, జేఈ లచ్చన్న అజయ్‌ని ఆదేశించారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు పట్టణానికి చెందిన విద్యుత్ వినియోగదారులు, గుర్రం మోహన్‌రెడ్డి కొంతం శంకరయ్య, మధుసూదన్ రావు మల్యాల బాపన్న ముత్యం రాజన్న, కంప సుధీర్ ఉన్నారు.

నేడే ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

- ముల్కల్ల ఐజా కళాశాలలో ఏర్పాట్లు
- ఉదయం 8 గంటలకు ప్రారంభం



నవతెలంగాణ-హాజీపూర్

పెద్దపల్లి లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం ముల్కల్ల ఐజా కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా ఎన్నికల లెక్కింపు పరిశీలకురాలు విజయ, ఈ రవికుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోశ్, రామగుండం పోలీస్ కమీషనరేట్ సీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఇటు లెక్కింపు, అటు భద్రతా ఏర్పాట్ల ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

హాజీపూర్ మండలం ముల్కల్లలో..

పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మూడు నియోజకవర్గాల్లోని ఓట్ల లెక్కింపు ముల్కాల ఐజా కళాశాలలో చేపడుతున్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు మంచిర్యాల జిల్లాలో చేపడుతుండగా మిగిలిన నాలుగు నియోజకవర్గాలు అయిన పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు సెంటీనరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్నారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఐజా కళాశాలలోని మూడు అంతస్తుల్లో మూడు హాళ్లలో ఓట్ల లెక్కింపు చేపడుతున్నారు. ప్రతీ హాల్లో ఏజెంట్ల సమక్షంలో లెక్కింపు చేపట్టనుండగా 14 టేబుళ్ల చొప్పున మంచిర్యాల నియోజకవర్గం 21 రౌండ్లు, చెన్నూర్ 17 రౌండ్లు, బెల్లంపల్లి నియోజకవర్గం 17 రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లను తీసుకువచ్చి లెక్కింపు చేపడుతారు. అంతే కాదు మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఓక్కో నియోజకవర్గానికి 5 చొప్పున ర్యాండమ్ గా వీవీ ప్యాట్లకు సంబంధించి రసీదులను లెక్కించి కంట్రోల్ యూనిట్లో పోలైన ఓట్లతో సరి చూసి టేబుళ్ల వారీగా ఫలితాలను ప్రకటిస్తారు. ఆ ఫలితాలను లెక్కింపు కేంద్రంలో ఎప్పటికప్పుడు ప్రకటించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతీ టేబుల్కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారు. జిల్లాలో మొత్తం 6,49,030 ఓటర్లకు గాను 4,23,953 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.



మధ్యాహ్నం 3 గంటల వరకు పూర్తి

ఇక 6,800 మంది పోస్టల్ బ్యాలెట్, 330 మంది 85 ఏళ్ల దాటిన వారు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో 745 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా ముందు బ్యాలెట్ ఓట్లు ఆ తర్వాత సాధారణ ఓట్ల లెక్కింపు ప్రారంభించి మధ్యాహ్నం 3 గంటల వరకు లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపులో మొత్తం 75 మంది వరకు ఉద్యోగులు ఓట్ల లెక్కింపు విధుల్లో భాగస్వామ్యం కానున్నారు. ఇక పెద్దపల్లి లోక్సభ బరిలో 42 మంది ఉండగా దాదాపు వారు సూచించిన 100 మంది వరకు ఏజెంట్ పాసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర అనుమానాస్పద వస్తువులు లెక్కింపు కేంద్రంలోని అనుమతి ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు చేశారు. లెక్కింపు కేంద్రం వద్ద మూడంచెల భద్ర ఏర్పాట్లు ఉండగా నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణలోభద్రతా ఏర్పాట్లు చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల హెల్త్ అసిస్టెంట్ లు కమలాకర్ అపరంజిలు అన్నారు. సోమవారం మండలంలోని తపాలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలం గూడాలో ఫీవర్ సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టూ మురుగునీరు చేరకుండా ఈగలు దోమలు వాలకుండా చూసుకోవాలన్నారు. ఈగలు దోమలతో మలేరియా టైఫాయిడ్, లాంటి ప్రాణాంతకరమైన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. వచ్చే వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త నీరు వస్తున్న సందర్భంలో కాచి వడ బోచిన నీటినే తాగాలన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త విజయలక్ష్మి కొల్లం గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలి

నవతెలంగాణ-దండేపల్లి

మహిళలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి మహిళా సాధికారత సాధించాలని మహిళా సాధికారత జిల్లా బృందం ప్రతినిధి లిప్సిక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మహిళలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. బేటి బచావో బేటి పడావో, లింగ వివక్ష, లింగ సమానత్వం బాల్యవివాహాల నిరోధక చట్టం, ఆన్‌లైన్ సేఫ్టీ సైబర్ క్రైమ్, మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీస్ హెల్ప్‌లైన్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ 14567, సైబర్ క్రైమ్ 1930, ఫోక్సో చట్టం, నేషనల్ ఎమర్జెన్సీ, సుకన్య సమృద్ధి యోజన, మీషన్ వాత్సల్య 112, ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేష్మ, సూపర్వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ఆశాలకు పరీక్ష నిర్వహించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

ఆశాలకు పరీక్ష నిర్వహించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క అన్నారు. సోమవారం కలెక్టర్, డీఎం అండ్ హెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమ్మక్క మాట్లాడుతూ పేద, గ్రామీణ ప్రాంత ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు, గత కొన్ని సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నామని, పగలు రాత్రి అయిన తేడా లేకుండా నిరంతరం పనిచేస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గుర్తించట్లేదని, పైగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆశ వర్కర్లకు పరీక్ష పెట్టాలని అనడం సరైంది కాదని అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఆశ వర్కర్లకు ఇప్పుడు పరీక్ష పెడితే రాసే పరిస్థితిలో ఆశ వర్కర్లు లేరన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మా సమస్యలు పరిష్కరించాలని గత కాంగ్రెస్ నాయకులు సమ్మె బాట పట్టడం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వేతనం రూ.18 వేలు నిర్ణయించి చెల్లించాలన్నారు. ప్రతి ఆశ వర్కర్‌కు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించాలని, ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, క్వాలిటీ యూనిఫాం, రిజిస్టర్లు, పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భగా విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శోభ, జిల్లా కమిటీ సభ్యులు విజయలక్ష్మి, సభ్యులు పద్మ, విజయ, కవిత, కృష్ణవేణి పాల్గొన్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS/ ARBITRATOR, AT ADILABAD
ARB No. 165 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Pinumala Venkatesh & Others
....Opponents

To
OP-3 LINGAMPALLI VENKATASWAMY, S/o.LAXMAIAH, Age:46yrs., Occ: Trammar, GDK-2 Incline, Emp. Code.02364638, R/o.H.No.24-03-117, Shanthikhani, near Govt high school, Po. & Mdl.Bellampalli, Dist:Mancherial 504251.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 1,32,295-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 169 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
...Disputant
//AND//
Byram Dinakar & Others
..Opponents

To
OP-3 GADDAM MAHIPAL, S/o.SWAMY, Age:37yrs., Occ:M. V Driver, SRP OC-1 Incline, Emp.Code. 02935594, Srirampur Area, Q.No.SD-206, Naspur colony, Po,CCC, Mdl Naspur, Dist:Mancherial-504302.
OP-5 GAJANAVENI SRINIVAS, S/o.MALLAIAH Age: 40yrs., Occ:Drill operator Trainee, MRS, Emp. Code.02374829, Ramagundam-II Area, R/o.H.No. 18-715, Ramnagar, Po. & Mdl.Mancherial, Dist: Mancherial-504208.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 3,59,423-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 172 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Annam Rambabu & Others
......Opponents

OP-2 KOTTAPELLI SATHISH, S/o.BHOOMAIAH, Age:35yrs, Occ:Suervey mazdoor, Emp. Code. 02120165, SRP-3 Incl., Srirampur Area, R/o.Q.No.D-1372 Shirkey quarters, Po. CCC, Mdl. Naspur Dist.Mancherial.-504302.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 1,62,756-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 167 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Akinapally Sathish Kumar & Others
....Opponents

To
OP-1 AKINAPALLY SATHISH KUMAR, S/o. BRAHMAIAH, Age: 42yrs., Occ: Private Employee, R/o. H.No.27-412, Hamaliwada, Po. & Mdl.Mancherial, Dist: Mancherial-504208.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 91,992-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 163 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
...Disputant
//AND//
Akinapelli Sai Kiran & Others
....Opponents

To
OP-1 AKINAPELLI SAI KIRAN, S/o SRINIVAS, Age:31yrs., Occ: Business, Sri Lakshmi Narasimha Pharmacy, Mancherial, R/o. H.No. 27-412, Hamaliwada, 10th ward, Po. & Mdl. Mancherial, Dist. Mancherial-504208.
OP-4 GARE CHANDRA SHEKAR, S/o. RAMANNA., Age:36yrs., Occ. Business, Chandra Diagnostic centre, Mandamarri, R/o.H.No. 12-65, Vidyanagar, Po. & Mdl.Mandamarri, Dist:Mancherial.504231.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 59,478-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 162 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
...Disputant
//AND//
Mogullapalli Bhaskar & Others
.....Opponents

To
OP-2 PULIPAKA DEVA RAJU, S/o.POSHAM, Age:47yrs., Occ: Genearal Mazdoor, Shanthikhani, Emp. Code.02385870, Mandamarri Area, R/o.H.No.28-3-210/4, Caltex Area, Po. & Mdl Bellampalli, Dist. Mancherial-504251.
OP-3 SHEELAM SRINIVAS, S/o.PEDDA KISTAIAH, Age:41yrs., Occ: Office Subordinate, Emp. Code. 1357565, District Panchayath raj office, Komaram bheem Asifabad, R/o. H.No.2-34, Vill. Jankapur, Mdl. Kannepally, Dist:Mancherial-504251.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 56,668-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 168 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Lenkalapally Mruthunjaya & Others
.....Opponents

To
OP-1 LENKALAPALLY MRUTHUNJAYA, S/o. KAILASAM, Age:46yrs. Occ:Kirana general stores, near Panchamukha temple, Mancherial, R/0.H.No.-18-363, LIC colony, Luxettipet road, Mdl & Dist:Mancherial-504208
OP-2 KASAM RAMESH, S/o. VAIKUNTAM, Age:56yrs., Occ: Electrician Area workshop Emp. Code.02757108, Srirampur Area, R/o.Q.No:ND-2573, Nagarjuna colony, Po.CCC, Mdl Naspur, Dist:Mancherial-504302.
OP-4 CHILUKALA RAMESH, S/o.CHANDRAIAH, Age:42yrs, Occ: Supportmen, RK-7 Incline, Emp. Code.02935057, Srirampur Area, R/o.H.No.-11-171/1 Gandhi nagar, near CCC X road, Po.CCC, Mdl. Naspur, Dist:Mancherial-504302

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 2,14,624-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 166 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Ganta Jayapal Reddy & Others
....Opponents

To
OP-2 YELUGETI SHANKAR, S/o. KANNAIAH, Age:47yrs., Occ:Coal filler,SRP-3 Incl., Emp.Code. 02084408, Srirampur Area, R/o. Q.No.D-180, RK-5colony, Po.CCC, Mdl. Naspur, Dist. Mancherial-504302
OP-3 BOJJA RAJAIAH, S/o. MALLAIAH, Age:51yrs, Occ:General mazdoor, SRP-3 Incl., Emp.Code.02911710, Srirampur Area, R/o.Q.No.SD-207, RK-5 colony, Po.CCC, Mdl. Naspur, Dist.Mancherial-504302.
OP-4 EATI KRISHNA CHAITANYA, S/o. NAGESHWARA RAO, Age: 36yrs. Occ:Badili worker, SRP-3 Incl., Emp.Code. 00305052, Srirampur Area, R/o.Q.No.D-127, RK-5 colony, Po.CCC, Mdl.Naspur, Dist.Mancherial-504302.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 1,10,612-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS/ ARBITRATOR, AT ADILABAD
ARB No. 174 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Mateti Srinivas & Others
.....Opponents

To
OP-2 BARASANI NARAYANA, S/o.RAMACHANDAR RAJU, Age: 36yrs., Occ:General mazdoor, GDK OC-III, Emp.No.01238761, Ramagundam-2 Area, R/o.Q.No.MD-522, Block.no.38, Po. Pothana colony, Mdl.Ramagundam, Dist:Peddapalli-505215
OP-3 KUMMARI VIJAY, S/O SAILU, Age:56yrs., Occ: General mazdoor, E.P Helper, RKP OC, Emp.No. 00950239, Srirampur Area, R/o. Q.No.SD-173, Bhagath singh nagar, Po. Ramakrishnapur Mdl: Mandamarri, Dist:Mancherial-504301.
OP-4 KARU RAMA PRAKASH, S/o APPA RAO, Age:31yrs, Occ: Overman, SRP-3 Inc., Emp.No. 00132506, Srirampur Area, R/o: Q.No.SD-327, Naspur colony, Po.CCC, Mdl: Naspur, Dist: Mancherial-504302.
OP-5 RACHERLA SRINIVAS, S/o.MALLAIAH, Age:43yrs, Occ: Kamati, Emp.No.0262452, Govt. Boys Hostel, Wankidi, R/o:H.No.16-112 Mahalaxmiwada, Po. & Mdl: Luxettipet, Dist:Mancherial-504215.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 4,47,120-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF THE CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB No. 173 of 2024

Between:-
M/s. Sri Maniram Chit Funds Private Limited, Mancherial Br.-II
....Disputant
//AND//
Akunuri Srikanth & Others
.....Opponents

To
OP-1 AKUNURI SRIKANTH, S/0.SHANKARAIAH, Age:37yrs., Occ:Private Business (Milk Parlour), C/o.Dharani Shankariah, H.No. 19-426/2, College road, Nr.Narayana High School, Po. & Mdl, Mancherial, Dist.Mancherial-504208.
OP-2 RENUKUNTLA SWAMY, S/o.VEERA SWAMY, Age:36yrs., Occ: Coal Cutter, Emp. Code. 02926731, RK-6 Incl., Srirampur Area, R/o.H.No.9-2-16/16, Nr. Hanuman Temple, Po.Godavarikhani, Mdl.Ramagundam, Dist.Peddapalli-505209.
OP-3 IRUKULA VINOD KUMAR, S/o.SUBASH, Age:36yrs., Occ: Genearal Mazdoor, Emp. Code. 02120937, KTK-6 Incl., Bhupalapally Area, R/o.H.No. 12-708, 1st Floor, Reddy colony, Nr. Sathyasai baba Temple, Po.& Mdl.Mancherial, Dist.Mancherial-504208.
OP-5 RAPARTHI SANTHOSH, S/o SATYANARAYANA, Age:34yrs, Occ: Railway Track Maintainer-IV, PF No. 2421E140567, Armoor Station, R/o. H.No.4-5, Vill.Jaggaiahapet, Mdl. Bheemini, Dist.Mancherial.504273

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money i.e. Rs. 9,70,739-00, and the same is posted for your appearance in the said Court on the **22-06-2024** by 11:30 AM. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex parte.

// By the Order of the Court//
Place: Mancherial
Date: 02-06-2024
Sd/-
Foreman for the Disputant Mancherial

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నేరడిగొండ



మండల కేంద్రంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కమల్ సింగ్ అమ్మ ఇటీవల మరణించారు. సోమవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నానాక్ సింగ్, నేరడిగొండ ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

7లక్షలకు పైగా అందుబాటులో పత్తి విత్తనాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో మొత్తం 341 విత్తన డీలర్‌ల వద్ద 7,01,457ప్యాకెట్ల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా మండలంలోని విత్తన దుకాణంలో సంప్రదించి, కొనుగోలు చేయవచ్చని తెలిపారు. జిల్లా రైతులు విత్తన లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో జిల్లాస్తాయి, మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఏ విత్తన దుకాణాదారుడైన గరిష్ట అమ్మకపు ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే లేదా పత్తి విత్తనాలు అందుబాటులో ఉండి ఇవ్వకుంటే మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. విత్తనాల కొనుగోలు లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు సమయంలో విధిగా రశీదు పొందాలని పేర్కొన్నారు. పంటకాలం పూర్తి అయ్యేవరకు ప్యాకెట్ బిల్లు భద్ర పరుచుకోవాలని పేర్కొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు, వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్, ఫిషరీస్ డిప్లమోలలో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్‌లో పలువురు ప్రతిభ కనబరిచారు. సోమవారం ఫలితాలను సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం విడుదల చేశారు. జిల్లాలో 939 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఇందులో ఎంపీసీ విభాగంలో 785 మంది ఉత్తీర్ణులు కాగా ఏంబైపీసీ విభాగంలో 776 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో 89.27శాతం బాలికలు, 79.21శాతం బాలురు ఉత్తీర్ణుల సాధించారు. ఎంబైపిసి విభాగంలో 88.29శాతం బాలికలు, 78.26శాతం బాలురు ఉత్తీర్ణులయ్యారని సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్ సమన్వయకర్త పి.భరద్వాజ పేర్కొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

పాలిసెట్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో షేక్ ఇర్ఫాన్ 40వ ర్యాంక్, జాదవ్ మహేశ్వరి నాయక్ 109, నాగుల సంకీర్తనరెడ్డి 216 ర్యాంక్‌తో జిల్లాలో వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఎంబైపిసి విభాగంలో షేక్ ఇర్ఫాన్ 65వ ర్యాంక్, సూరం మణిప్రశాంత్ 93, అముల సూర్యరెడ్డి 460వ ర్యాంక్‌తో వరుసగా జిల్లాలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ భరద్వాజ అభినందనలు తెలిపారు.

పాలిసెట్ షెడ్యూల్ వివరాలు

జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రకటించింది. జూన్ 22 నుంచి ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునే అవకాశం ఉండగా..జూన్ 30న సీట్ల కేటాయింపు ఉంటుంది. జూలై 7 నుంచి నుంచి సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ మొదలు కానుంది. జులై 13న సీట్లను కేటాయించనున్నారు. జూలై 23న స్పాట్ అడ్మిషన్లకు గైడ్‌లైన్స్ విడుదలవుతాయి. జూలై 24 లోపు ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు.







రాష్ట్రంలో ప్రతీకార పాలన నడుస్తోంది

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



నవతెలంగాణ-మంచిర్యాల

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగిస్తోందని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆదివారం మంచిర్యాలలో కొందరు యువకులు చేసిన దాడిలో గాయాలపాలై ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గడప రాకేష్‌ను సోమవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇద్దరు బీఆర్ఎస్ నాయకులని దారుణంగా హత్య చేశారన్నారు. నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి గాయపరిచారని, దీన్ని బట్టి చూస్తే రాష్ట్రం లో కాంగ్రెస్ కక్షపూరిత పాలన చేస్తోందని తెలిపారు. హామీలు మరిచిపోయి గత ప్రభుత్వంలో పని చేసిన నాయకులపై దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. సహనంతో ఉంటున్న తమను రెచ్చగొట్టద్దని, సహనం కోల్పోయి రోడ్డు మీదకు వస్తే ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడుపై దాడి హేయమని, దాడిలో స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని పేర్కొన్నారు. పోలీసులు సైతం కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పరామర్శించిన వారిలో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం ఉన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గడప రాకేష్‌పై జరిగిన దాడిని కాంగ్రెస్ నాయకులు ఖండించారు. రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు ముడిపెట్టడం దివాకర్‌రావు అవివేకానికి నిదర్శనమన్నారు. మంచిర్యాలలో గూండాయిజం, రౌడీయిజం పెంచి పోషించింది మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు తనయుడు విజిత్‌రావు కాదా అని ప్రశ్నించారు. గతంలో బీజేపీ నిరసన కార్యక్రమాలు చేస్తే దాడులు చేయాలంటూ బీఆర్ఎస్ శ్రేణులను విజిత్‌రావు రెచ్చగొట్టాడని తెలిపారు. ప్రజా సేవలో ముందుండే నాయకుడు ప్రేమ్‌సాగర్‌రావుపై ఇక ముందు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

జీడీకే-11వ గని తనిఖీ

నవతెలంగాణ-గోదావరిఖని

సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-11వ గనిని జీఎం సేఫ్టీ కార్పొరేట్ కే.గురవయ్య సోమవారం తనిఖీ చేశారు. మొదటి ప్లాన్ ద్వారా గనిలో తీసుకుంటున్న రక్షణ చర్యలను పరిశీలించారు. అనంతరం గనిలోని 3వ సీమ్‌లో గల ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌ను సందర్శించి, తగు సలహాలు, సూచనలు చేశారు. తనిఖీ బృందంలో జీఎం సేఫ్టీ రామగుండం రీజియన్ గుప్తా, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, అసోసియేన్ డి.బైద్య గని మెనేజర్ నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, ఇతర అధికారులున్నారు.

మహారాష్ట్ర రైతుకు విత్తనాలు అమ్మిన వ్యక్తిపై కేసు

- డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఏఓ విశ్వమిత్ర
- 33 విత్తనాల ప్యాకెట్లు స్వాధీనం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డిమాండ్ ఉన్న పత్తివిత్తనాలను జిల్లా వాసులకు కాకుండా మహారాష్ట్ర రైతులకు అమ్మిన ఆదిత్య సీడ్స్ షాప్ యజమాని రమేష్ పై కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ శాఖ ఏఓ వెండి విశ్వమిత్ర, సీఐ సత్యనారాయణతో కలిసి వివరాలు తెలియజేశారు. డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలు బ్లాక్ మార్కెటకు తరలిపోకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విత్తనాలు బ్లాక్ తరలకుండా బస్టాండ్, రైల్వే స్టేషన్, బార్డర్ చెక్‌పోస్టులలో తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు చెందిన రైతు నాగోరావ్ అనే వ్యక్తి డిమాండ్ ఉన్న 25 ప్యాకెట్ల రాశీ 659 పత్తి విత్తనాలతో పాటు కబడ్డీ 8 ప్యాకెట్ల విత్తనాలను ఇక్కడ కొనుగోలు చేసి మహారాష్ట్రకు వెళ్తున్నట్టు విశ్వసనీయ సమాచారం వచ్చిందన్నారు. దీంతో రైల్వేస్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేయగా గుర్తించారన్నారు. నాగోరావ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా శివాజీచౌక్‌లో గల ఆదిత్య విత్తన దుకాణం నుంచి అధిక ధరలకు ప్యాకెట్లు తీసుకున్నట్టు తెలిసిందన్నారు. దీంతో విత్తన దుకాణం యజమాని రమేష్‌పై పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి, ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డిమాండ్ పత్తి విత్తనాలను బ్లాక్ మార్కెట్ లేదా ఇతర ప్రాంతాలకు అక్రమంగా తీసుకెళ్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ
- కౌంటింగ్ కేంద్రాల సందర్శన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జరగనున్న ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను ఆమె టీటీడీసీలో కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. రౌండ్స్, టెబుళ్ల ఇతర వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా తీర్పు ఇచ్చారో పార్లమెంట్‌లో కూడా అదే విధంగా తీర్పు ఇస్తారని నమ్మకం ఉందన్నారు. కౌంటింగ్ కోసం అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. తమ ఏజెంట్లు 6 గంటలకే కేంద్రాలకు చేరుకుంటారన్నారు. మూడు చోట్ల కేంద్రాలున్నాయని, అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు గుర్తించామన్నారు. గెలుస్తామనే ధీమాతోనే కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించడం జరిగిందన్నారు.

ప్రజలకు అవసరమైనప్పుడు

పోలీసులు వెంటనే స్పందించాలి

- ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల



నవతెలంగాణ-నిర్మల్

ప్రజలకు అవసరమైనపుడు పోలీసులు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జిలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులకు, ప్రజలకు సంబంధాలు మెరుగుపరుస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా ప్రజా ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తున్నామని అన్నారు. అనుమానస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దష్టికి వచ్చిన, గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రావణ చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని సూచించారు. లేదా జిల్లా వాట్సప్ నంబరు 8712659599 కు సమాచారం తెలియజేయాలని వెల్లడించారు.

ఓట్ల లెక్కింపు పకడ్బందీగా చేపట్టాలి



నవతెలంగాణ - హాజీపూర్

లోక్‌సభ ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం ముల్కల్లలోని ఐజా కళాశాలలోని లెక్కింపు కేంద్రంలో లెక్కింపు పర్యవేక్షకురాలు విజయ, రవికుమార్‌తో కలిసి సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన రెండవ విడత శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి జారీ చేసిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలన్నారు. ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. లెక్కింపు ప్రారంభమైన వెంటనే కంట్రోల్ యూనిట్లో పోలైన ఓట్లను సరి చూసుకోవాలని, లేనిపక్షంలో సహాయ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. లెక్కింపు సమయంలో పోటీల్లో ఉన్న అభ్యర్థికి సంబంధించి కౌంటింగ్ ఏజెంట్ లేవనెత్తిన అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వీవీ ప్యాట్లలోని రశీదులు లెక్కించడం జరుగుతుందన్నారు. లెక్కింపు సమయంలో వెలువరించే ఫలితాల వివరాలను సూక్ష్మ పరిశీలకులు, పర్యవేక్షకులు ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా నమోదు చేసుకోవాలని, లెక్కింపు సమయంలో క్రమశిక్షణ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ అశోక్ కుమార్, ఏసీపీ ప్రకాశ్, బెల్లంపల్లి ఏఆర్వో అదనపు కలెక్టర్ రాహుల్, ఎస్టీసీ, చెన్నూర్ ఏఆర్ఓ చంద్రకళ, ఆర్డీఓ, మంచిర్యాల ఏఆర్ రాములు, లెక్కింపు పరిశీలకులు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

లెక్కింపు కేంద్రం భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన సీపీ

లెక్కింపు నిర్వహణకు సంబంధించి భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని, లెక్కింపు కేంద్రం పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని రామగుండం సీపీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం ముల్కల్ల ఐజా కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి సీపీ ఎన్నికల అంశాలు, లెక్కింపు నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేసి విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల బందోబస్తులో భాగంగా అధికారులు, సిబ్బందికి ఆదేశించిన విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు నిబద్ధతగా పని చేయాలని పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రం పరిసరాలను మొత్తంగా తిరుగుతూ భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల పని తీరును పర్యవేక్షించారు. సీపీ వెంట డీసీపీ అశోక్ కుమార్, ఏసీపీలు ప్రకాశ్, వెంకటేశ్, రవికుమార్, ఎస్బీ ఏసీపీ రాఘవేంద్ర, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, ట్రాఫిక్ సీఐ నరేశ్, హాజీపూర్ ఎస్సై గోపతి సురేశ్ ఉన్నారు.

కేసీఆర్, జయశంకర్ నేతృత్వంలోనే సిద్ధించిన రాష్ట్రం

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాజీ సీఎం కేసీఆర్, దివంగత ప్రొఫెసర్ జయశంకర్ నేతృత్వంలో పదేండ్ల కింద తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సోమవారం తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని కేసీఆర్ 2001 నుంచి ప్రారంభించారని, ప్రొఫెసర్ జయశంకర్ సూచనలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారని గుర్తు చేశారు. పదేండ్ల కింద తెలంగాణ సిద్ధించి, బీఆర్ఎస్ అధికారం చేపట్టిందన్నారు. రెండు సార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజల సంక్షేమమంతో పాటు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష హోద ఇచ్చారని, ప్రజల కోసం నిరంతరం పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, నాయకులు అజయ్, సాజిదోద్దిన్, మెట్టు ప్రహ్లాద్, కుమ్ర సుధాకర్, యూనిస్ అక్బానీ పాల్గొన్నారు.

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ-కుభీర్

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, నారాయణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పార్డి(బి), పల్సి, సోనారి, తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళ సంఘాల ఆధ్వర్యంలో బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని, గ్రామంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా పాఠశాలల్లో విద్యార్థులకు మంచి నీళ్ల, విద్యుత్, తదితర వసతులు కల్పించేందుకు అమ్మఆదర్శ కార్యక్రమంలో పనులు చేపట్టి విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి, వారికి సమస్యలు రాకుండా చూస్తుందని అన్నారు. దీంతో పాటు ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించి, వారికి అన్నివిధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. దీంతో ప్రయివేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల అధ్యక్షులు సీసీలు దత్తాత్రి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

ఎన్నికల తరహాలో విద్యాసంస్థల ప్రచారం

నవతెలంగాణ-మంథని

ఎన్నికల వాతావరణన్ని తలపించేలా విద్యాసంస్థల ప్రచారం కనిపిస్తుంది. వినూత్న రీతిలో విద్యా సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నాయి. మంథని పట్టణంతో పాటు డివిజన్లోని నాలుగు మండలాల ఏ చౌరస్తాలో చూసిన ఫ్లెక్సీలతో నిండిపోయాయి.ఫ్లెక్సీలు, బ్యానర్లు,గోడ పోస్టర్లతో ఎటు చూసినా విద్యాసంస్థల ప్రచారాలే కనిపిస్తున్నాయి.ఏప్రిల్‌లో ఇంటర్ ఫలితాలు వెలువడిన నుంచి మొన్న వెలువడిన పది పరీక్షల ఫలితాల వరకు ప్రచార హోర్డింగ్‌లే అక్కడక్కడ కనిపిస్తున్నాయి. మరికొన్ని విద్యా7 సంస్థలు కళాశా లలు ఎన్నడులేని రీతిలో గ్రామీణ ప్రాంతాల్లో కరపత్రాలతో ప్రచారం చేపడుతున్నారు.ప్రతి విద్యా సంస్థ వారి వారి ఆర్థిక పరిస్థితులు బట్టి ప్రచార అస్త్రాలుగా కరపత్రాలను రంగురంగుల బ్యానర్లతోనూ ప్రచారం సాగిస్తున్నారు.విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో జీతం కట్టిస్తూ ఊరులో తిరిగి ఇంటింటా ప్రచారం చేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కార్మికులను వేధిస్తున్న కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గోదావరిఖని

గోదావరిఖని ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వేధిస్తున్న కాంట్రాక్టర్ ఎంఎస్.రెడ్డి, సూపర్‌వైజర్ రమేష్‌లపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిపో అధికారులకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్‌లు పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అనంతరం వారు మాట్లాడుతూ గోదావరిఖని ఆర్టీసీ డిపోలో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సూపర్‌వైజర్ రమేష్ వేధింపులకు గురి చేస్తున్నారని, అతన్ని విధుల నుండి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం రావాల్సిన జీతాలు చెల్లించడం లేదని, ఇచ్చే వేతనం నుంచి కాంట్రాక్టర్ ఎంఎస్.రెడ్డి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇది గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు శివ, రాజు, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై డీఎల్‌పీవో విచారణ

నవతెలంగాణ-ముత్తారం

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్, గ్రామానికి చెందిన మరో వ్యక్తి బొల్లంపల్లి సంతోష్ గౌడ్ ముత్తారం ఎంపీవోపై ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు డీఎల్‌పీవో శంకరయ్య సోమవారం విచారణ చేపట్టారు. ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విచారణ కొనసాగించారు. సంబంధిత కార్యదర్శులను, ఎంపీవో ఫిర్యాదుదారులను పిలిపించి ఫిర్యాదులపై వాస్తవ అవాస్తవాలను విచారణ జరిపి, ఫిర్యాదుల నుంచి, ఎంపీవో గ్రామ కార్యదర్శుల నుంచి ఫిర్యాదుల వివరణ తీసుకొని, దీనిపై నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపనున్నట్లు ఆయన తెలిపారు.